# వరద

**పాలకోడేటి సత్యనారాయణరావు**

[illegible]

కొత్తది కాదు; అవావ్యక్తి కొత్తదికాదు. వానరావటం, వానతో బాటుగ వరద రావటం, ఎంతో నష్టంకావడం, పదిమంది చావటం వం వందలమంది నిర్వాశయులవటం... ఇది ఆంధ్రదేశానికి ఆనవాయితీ. కాలం ఖర్మం కలిసివచ్చి, ఒక సంవత్సరం వరద రాకపోయేసరికి, మనషు లందరికీ ఆంధ్ర దేశానికి అవతలెక్కడో ఉన్నట్లు అనిపించటం ... ఇదంతా మామూలే !

కాని—

మామూలుగ అనిపించనిది ఒక్క తలుపులుకే !

అతనికింకా కొత్తగా ఉంది. అతనికి తెలిసి వరదరావటం మొదటిసారి

వరదలొస్తూనే ఉంటాయి; పోతూనే ఉంటాయి; చూస్తూ ఉంటాం, మర్చిపోతూనే ఉంటాం. కానీ ఈసారి, వరద రావటమే చూశాడ తలుపులు !

మనసులలో స్వైతం వరద వస్తుందనీ; ఆ వరద వెల్లువలలో మ నులోని కుళ్లు కొట్టుకుపోతుందనీ తలుపులుకు తెలీదు.



ఆ వరద తన్ని తరిమే తలపుల్ని
కలిగించనదేమోగానీ, తలుపులుకు మాత్రం
బాధించినట్లే ఉంది.

పాను—

'వరద వచ్చేసింది—'

'ఇంకేముంది. వరద వచ్చేసింది!—'

—మనసులలో వచ్చిన వరద అది!

ఆ తర్వాత మనుషులలో వచ్చిన వరద అది!!

బొట్టూ బొట్టూ కలిసి అపార సముద్రం అయినట్లే ఉంది.

మనిషీ మనిషీ కలిసి జనసముద్రమే అయింది.

'అదిగో, వచ్చేస్తోంది...'

'అదిగో, వచ్చేసింది—'

తలుపులుకే భయం వేసింది.

నిన్నంటే నిన్న, కాదంటే మొన్న— అంతే! వరద వచ్చింది. ఎప్పుడో కానీ పొంగని మూసీ, ఎప్పుడూ సరిగా నీళ్లే ఉండని మూసీ కూడా పొంగింది. ప్రజానీకం అంతా కలలుకనే గాఢ సుషుప్తిలో మునిగి ఉన్న వేళలో ఉరకల పరుగుల వచ్చింది మూసీ. ఎంత ఆవేశంతో వచ్చిందో, అంతే ఆవేశంతో, అంతే వడి బాటుతో వెళ్లిపోయింది.

కానీ—

మూసీ బాటుగ చాలమంది వెళ్లిపోయారు—శారీరకంగా కొందరు; మానసికంగా కొందరు. ఆర్థికంగా కొందరు— నీళ్ల జీవచ్ఛవాలు.

మళ్లీ క్షణాన—

వరదరావటం, పోవటం కన్నా, వరద వస్తుందన్న తలపే భయంగా ఉంది.

వరదవస్తే...?

గాలీ వానా వస్తే కథే లేదు.

—కానీ భయం ఉంటుంది.

తలుపులు మనిషే!

—'వరద వచ్చేస్తోంది',

'భాగో, భాగో, పానీ ఆరహై...'

—కొన్ని లక్షల కంఠాలు ముక, కంఠంతో అన్న పలుకులవి!

మనసులన్నీ కలవరపెట్టిన తలపు ది!!

# వరద

అందరితో బాటు ఒకడిగా...

జన సంద్రంలో బొట్టుగ...

వరద వస్తుందన్న భయాందోళనలతో తలుపులు పరిగెట్టాడు.

వెనకనే నీళ్లు వస్తున్న భావన!

ప్రాణాలు అరచేతో పట్టుకుపోవాలనే తపన!

కానీ ఎంత దూరం?—

తలుపులు ఆగి పోయాడు — 'వరద వస్తే రానీ! పోయే ప్రాణం పోనీ! తను ఎవరికోసం బ్రతకాలి? తనకోసం ఎవరున్నారు? పారిపోయి, బతకాలనే తపన ఎందుకు?—'


ఆగిపోయాడు; క్షణం అటూ ఇటూ చూశాడు— కనుచూపు మేరవరకు జనం. మనసు నాక్రమించింది భయం.

'పిల్లంతా వెర్రి వెధవలు! ఎంత దూరం పరిగెడతారు?—'

తలుపులు ముందెవరో తూలిపడ్డారు— ఆ వ్యక్తి తలమీది వస్తువులన్నీ చెల్లాచెదరయిపోయాయి.

'పోయేవాడు పోక ఈ బరువంతా ఎందుకు? ఎంతని, ఎంతదూరం తీసుకు పోగలడు?— కాదు, ఇదంతా బ్రతుకు నేర్పిన పాఠం. వరద వచ్చి ఇల్లు కూలిపోతే, వస్తు నష్టం కలగకుండా ఇది జాగ్రత్త. అంతే!—'

తలుపులు మెదడులో మెరుపు మెరిసింది. తనూ జాగ్రత్తపడిన?



జనవాహినికి ఎదురీదినవాడు— పికనేరే వరికి చుట్టూ ఉన్న ఇళ్లన్నీ నిర్మానుష్యంగా ఉన్నాయి. కొన్నిగంటల క్రితం ఈ ఇళ్లు కొందరికి నివాసస్థలమంటే నమ్మశక్యంకాదు.

గంగులు లేదు, మైసమ్మ లేదు, లక్ష్మిపతిలేదు, మల్లమ్మ లేదు.

గంగులు ఇంటికేసి నడిచాడు— వీటూ హొదలుచుకున్నపుడు కొంత జాగ్రత్త పడిపోతే మంచిదనే ధ్యేయంతో.

అగ్గిపుల్ల గీసి చూశారు— ఇంట్లో ఏమీలేదు. ఉన్నదంతా వ్రాచిక పుల్లతో సహా తీసికెళ్లి వట్లే ఉన్నాడు; అయినా లేనివా డింట్లో ఏముంటుంది?

—ఏ పనిచేసినా, పుణ్యం పురుషార్థం కలిసి రావాలి.

వేసికంత పెద్ద ఇంటికేవేస్తే సరి!

తలుపులుకు ధైర్యం చిక్కింది — ప్రాణం అంటే తీపి అందరకూ సహజమే! పారిపోతున్న వాళ్లతో పాటక జనమూ ఉన్నారు, పదిలక్షల ఆస్తిపరులూ ఉన్నారు...తలుపులుకు నవ్వొచ్చింది.

—గోవిందరావు ఇంటిముందు ఎప్పుడూ రెండు కార్లుండి తీరతాయి. ఈ క్షణంలో ఒకటంటే ఒకటే లేదు. ఎంత దూరం ప్రయాణం చేస్తున్నాయో ఏమో!

తలవ్వంత ఇంట్లోకి వచ్చినట్టు లోపలికివచ్చాడు. దూరంగా ఉన్న ఆల్సేషియన్ కుక్క ఒక్కసారి మొరిగింది.

—మెళ్లో గొలుసు. మనిషి జంతువై జంతువుకువేసిన సంకెళ్లు.

మెట్లమీదనుంచి ఎవరో వస్తున్న అలికిడయింది—'మేమ్‌సాబ్.'

'అయ్యగారు పంపారా?' — ఆ గొంతులో భయం, ఆందోళన.

తలుపులు తడబడ్డాడు— 'జానంజమ్మగోరూ, వరదొస్తోందని మీకాడకెళ్లా...'

'సర్లే, ఇవిట్రా...' అందించింది ఏవేవో. పరాగ్గా అందుకొన్నాడు.

రెండడుగులు వేశాడు— ఆగిపోయాడు— రేడియోగ్రాం, దానిమీద తళతళలాడుతూ గడియారం, ఇంకో ట్రాన్సిస్టరు ...

...ంకా...

'అమ్మగారూ—' భయం ఆగింది క్షణం సేపు. 'ఏం?'

'ఈ రేడియో, గడియారం...'

'వద్దువి, తేకు! — వరదవచ్చి ఇదంతా కొట్టుకుపోతే బాగుండును. అంతా మరొక రిని దోచితెచ్చిన సొమ్ము, చాల్లేరా ఈ తీసుకెళ్ళేది! ఐతికి బాగుంటే మళ్లీ సంపాదించుకోలేమా? కష్టపడి బతకటం అప్పుడైనా నేర్చుకుంటే అంతే చాలు...'

తలుపులు ఆశ్చర్యపోయాడు — 'అంటే?—'

'ఒరే, మాట్లాడకుండారా! మీ మగ వాళ్ల బుద్ధి అంతేరా!— ఆడది చెప్పటం ఏం, వినటమేం అని!— 'వద్దండి' ఇలా ఇంకోళ్లను దోచి మనమేం బాగుపడలాం' అంటే వింటేనా? ... రానీ, వరదరానీ, వరద రావాలి, ఇదంతా కొట్టుకుపోవాలి. దేవుణ్ణి ఇంతకన్న ఇంకేమీ కోరుకోను—' భయం వెళ్లిపోయింది.

—తలుపులు మాన్పడిపోయాడు. ఇలాటి వాళ్ళలోకూడ మనసులు, ఇలాటి భావాలు ఉన్నాయని అతనుకొలేదు. ఇందుకే, ఈ ప్రపంచం ఇంకా ఇలా ఉందనుకున్నాడు. కష్టార్జితానికి ఆవిడ ఇచ్చే విలువ అతని కర్థం అయింది.

తలుపులు ఆ ఇల్లు వదలి బయటకు వచ్చాడు.

క్షణం క్రితం గంగులు ఇంట్లో, ఇప్పుడు ఈ గోవిందరావు ఇంట్లో తను చేయాలనుకున్న పనిని తలుచుకొని, తల దించుకొన్నాడు. ఇంతక్రితం వెంకటరావింట్లో, అంతక్రితం...

ఛ—తలుపులు తల వాలిపోయింది.

'—...వరదలేదు, వచ్చే ప్రమాదమూ లేదు. అందరూ తమ తమ ఇళ్లకు సురక్షితంగా చేరకోవచ్చు— 'ఆకాశవాణి చేస్తున్న ప్రకటన.

వస్తుందనుకున్న వరద రానేలేదు,
రాదనుకున్న వరద రానే వచ్చింది.

వరద మనసును ముంచివేసింది. కుళ్లును కడిగి మనసు మంచి ముత్యంలా మెరిసేలా చేసింది

తలపులుకు రాదనుకున్న వరద రానే వచ్చింది.

# తప్పునడతకు కారణం



ధర్మపథం. బులుసు వెంకటరమణయ్య

భగవంతుడికి ఒక ప్రాణిపైని ఎక్కువ అభిమానం ఉండడం, మరొక ప్రాణిమీద అభిమానం లేకపోవడం అనేది లేదు. పిపీలికాది బ్రహ్మ పర్యంతమూ ఉన్న సృష్టిలో యావత్తూ అతనికి సమానమే!

అయితే కొందరు ధనవంతులూ, కొందరు దరిద్రులూ—కొందరు ఆరోగ్యవంతులూ, కొందరు రోగపీడితులూ — కొందరు దుఃఖాల్లో మునిగివున్నవారూ, కొందరు సుఖాలు అనుభవిస్తున్నవారూ ఉన్నారు గదా! దీనికి కారణం ఏమిటి? అని తోచవచ్చును.

అలా వ్యత్యాసం వుండడానికి కారణం వారి వారి పూర్వజన్మలే కాని వేరొక కారణం లేదంటూ తత్వాన్ని తెలిసిన వారు చెప్పుతూ ఉంటారు. ప్రాణులు మరణించిన తర్వాత—మరో జన్మ ఎత్తినప్పుడు మరేవీ వాటిని వెంబడించి రాకపోయినా, వెనకటి జన్మలలో చేసుకున్న కర్మలవల్ల లభించే పుణ్యమూ, పాపమూ తప్పకుండా వెంబడించి వస్తాయి. వాటిని తప్పించుకోవడం ఎటువంటి వారికిన్నీ సాధ్యం కాదు. పుణ్యాన్ని బట్టి సుఖానుభవమూ, పాపాన్నిబట్టి దుఃఖానుభవమూ తమ తమ భావాల ననుసరించి కలుగుతూ ఉంటుంది.

కష్టాల ననుభవిస్తున్న ఒక బుద్ధిమంతుడు భగవంతుణ్ణి ఇలా ప్రశ్నిస్తున్నాడు—

'సర్వ సమాన భావంగలవో దేవుడా! నేను కష్టాలను అనుభవించడానికి కారణం వెనకటి జన్మలో నేను చేసిన పాపాలేకదా! ఆ పాపాలు ఎలా సంభవించాయి? నేను చేయరాని పనిని — తప్పుపనిని చేయడం వల్లనేకదా! ఆ తప్పుపనిని నేను చేశానంటే దానికి కారణం నీవే అని గట్టిగా చెప్పగలను. ప్రాణుల యొక్క ఆయా ప్రవర్తనలు నీవు గానే గదా జరుగుతున్నవి! నీవు ఆ తప్పుపనిని చేయించావు. నేను ఇందులో నేను చేసిన దేమున్నది? అంతా నీవుచేసినదే!

ఒక కర్మాగారం ఉన్నదనుకు అందులో ఆయా స్థానాల్లో యంత్రాలను స్థాపించి వుంటారు. కానీ యంత్రాలు తమంతట తామే మీ లేవుకదా! వాటిని నడిపే వ్యక్తి ఉండాలి కదా! అతడు యంత్రాలను త్రిప్పి, వల్ల పనిచేయిస్తేనే ఉత్పత్తి అవుతుంది. లేకపోతే స్తంభించిపోతుంది. వస్తూత్పత్తి జరగకపోతే తప్పైన యంత్రాన్ని త్రిప్పేవాడిదే తప్ప యంత్రానిది కాదుగదా!

దేవా! నేను యంత్రాన్ని; యంత్రం త్రిప్పేవాడివి. నేనేదైనా తప్పు చేస్తే, అది నీవు చేయించినదే. నేను సహజంగా చేసిన తప్పు... యంత్రం బాగా పనిచేస్తే అలా పనిచేయించినవాడు యంత్రం త్రిప్పినవాడయినట్టు, నేనేదయినా మంచిపని చేస్తే అది నీవు చేసినట్లే!

యంత్రస్య గుణదోషౌ న
యంత్రిణః పరమేశ్వర,
అహం యంత్రో భవాన్యంత్రీ
మమ దోషో న విద్యతే.

ఇది అతని ప్రశ్న,

అయితే —అతను భగవంతుణ్ణి ప్రార్థించవలసిన దేమిటంటే —

యంత్రరూపంగా ఉన్న తనను తప్పుత్రోవలో పడకుండా సన్మార్గంలో నడిచేటట్లు చేయమని మాత్రమే!